గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 22-08-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-08-22 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-08-23 | 2023-08-24 | 2023-08-25 | 2023-08-26 | 2023-08-27 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.4 | 35.6 | 35.2 | 35.1 | 34.9 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.7 | 24.5 | 25.3 | 24.3 | 23.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 72 | 70 | 66 | 80 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 55 | 51 | 48 | 60 | 68 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 6 | 6 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 210 | 250 | 250 | 240 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 4 | 5 | 5 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 35-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ పూత దశలో వుండి, నీటి వసతి వుండి బెట్ట పరిస్థితి నెలకొన్న చోట తప్పనిసరిగా ఒక తడి ఇవ్వవలెను.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వేరుశనగలో పచ్చ దీపపు పురుగులు ఆశించి నష్ట పరచవచ్చును. నివారణగా ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి పంటలో ఆకుముడుత ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుతం పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సంమొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. • ప్రస్తుతం వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా కార్బెండిజెం + మాన్కోజెబ్ 3 గ్రా./లీ. (లేక) కార్బెండిజెం 1 గ్రా./లీ. + మాన్కోజెబ్ 2.5 గ్రా./లీ. నీటిలో కలిపి మొక్కంతా తడిచేటట్లు పిచికారి చేయాలి. |
| మైజ్ | • ప్రస్తుతం మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | • బాల్య దశలో ఉన్న మొక్కలపై మొదటి మరియు రెండవ దశ లార్వాల నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| బొప్పాయి | • జామ మరియు బొప్పాయిలో పండు ఈగ ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మిథైల్ యుజనాల్ ఎరలు ఎకరాకు 8 చొ.న తోటలలో అమర్చుకొని పురుగును నియంత్రించుకోవాలి. • పండు ఈగతో పాడయి రాలిపోయిన కాయలను పోగు చేసి చెత్తతో కాల్చివేయాలి. జామ పండ్ల గుజ్జును పళ్ళెంలో వేసి, ఈగలకు ఎరలుగా పెట్టాలి. పళ్ళెంలో కొద్దిగా క్రిమి సంహారక మందును కూడా గుజ్జుతో పాటు కలపాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |